మున్సిపల్ వైస్‌చైర్మన్ అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు

## ముగిసిన మున్సిపల్ వైస్ చైర్మన్ అంత్యక్రియలు

● అధిక సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తలు

మిర్యాలగూడ, డిసెంబర్ 28: గుండెపోటుతో మంగళవారం రాత్రి మృతి చెందిన మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు(కోటేశ్వర్ రావు) అంత్యక్రియలు గురువారం పట్టణంలోని బాపూజీనగర్‌లోగల వైకుంఠధామంలో అభిమానుల అశ్రునయనాల మధ్య ముగిశాయి. అంతకుముందు విష్ణు మృతదేహాన్ని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. బంగారుగడ్డలోని విష్ణు నివాసం నుంచి బాపూజీనగర్ వైకుంఠధామం వరకు అంతిమయాత్ర కొనసాగింది. తమ అభిమాన నాయకుడిని కడసారి చూసేందుకు బీఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు, ఆయన కుమారులు నల్లమోతు చైతన్య, సిద్ధార్థ విష్ణు పాడెను మోశారు. దారి పొడవునా అభిమానులు పూలు చల్లుతూ కన్నీటి వీడ్కోలు పలికారు. అంత్యక్రియలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను పూర్తి చేయాలి : ఎంపీపీ అనూరాధ

మాట్లాడుతున్న ఎంపీపీ చెన్ను అనూరాధ

పెద్దవూర, డిసెంబర్ 28 : అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామల్లో పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఎంపీపీ చెన్ను అనూరాధ సుందర్‌రెడ్డి సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. మంజూరైన అన్ని పనులను ఈ ఆర్థిక సంవత్సరం లోపల పూర్తి చేయాలని, గ్రామలను పరిశుభ్రంగా మార్చలని పేర్కొన్నారు. గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగు పర్చి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ కె. విజయకుమారి, వైస్ ఎంపీపీ గోనె వివేక్‌రావు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి పల్లె రవికుమార్ పరామర్శ

రాములును పరామర్శిస్తున్న పల్లె రమాకుమార్

మర్రిగూడ, డిసెంబర్ 28 : మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు కొంపెల్లి రాములు ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టుపైనుంచి పడి గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ గురువారం రాములు ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట గౌడ సంఘం మండలాధ్యక్షుడు పందుల రాములు గౌడ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొంపెల్లి నాగరాజు గౌడ్, నాయకులు రాజు, నరేశ్ ఉన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ క్రీడాకారిణికి సన్మానం

విద్యార్థినిని సన్మానిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి

దేవరకొండ, డిసెంబర్ 28 : అండర్-17 జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన స్థానిక కృష్ణవేణి పాఠశాల విద్యార్థిని పూజను గురువారం పట్టణంలోని స్పోర్ట్స్ అసోసియేషన్ భవన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ, తాళ్ల శ్రీధర్‌గౌడ్, ఉమా మహేశ్, భాస్కర్‌రెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి, నవీన్‌గౌడ్, పీఈటీలు రజిత, రామ్‌చరణ్ పాల్గొన్నారు.

## గుండెపోటుతో తాసీల్దార్ కార్యాలయ అటెండర్ మృతి

తిప్పర్తి, డిసెంబర్ 28 : స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో అటెంబర్‌గా పని చేస్తున్న జయమ్మ గురువారం గుండెపోటుతో మృతి చెందింది. ఉదయం విధులకు హాజరైన జయమ్మ తనకు సుస్తీగా ఉందని తోటి సిబ్బందికి తెలిపి.. రికార్డు గదిలో విశ్రాంతి తీసుకుంది. మధ్యాహ్న భోజనం చేయడానికి తోటి సిబ్బంది లేపగా కదలక పోవడంతో స్థానిక ఆర్ఎంపీని పిలిపించారు. పరిశీలించిన ఆయన అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

### శివలీలకు సావిత్రీబాయి పూలే అవార్డు

నల్లగొండ సిటీ : కనగల్‌కు చెందిన శివలీల సావిత్రీబాయి పూలే అవార్డును అందుకున్నారు. జనయత్రీ ఫౌండేషన్ ద్వారా పేదలకు సేవలందిస్తున్న శివలీలకు ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషణ్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని త్యాగరాజ గానసభలో అవార్డు అందించారు.

## బీఆర్ఎస్ నాయకుడికి మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ నివాళి

దేవరకొండరూరల్, డిసెంబర్ 28 : కొండభీమనపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు అప్పనాల వీరస్వామి గురువారం మృతి చెందాడు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గ్రామానికి వెళ్లి వీరస్వామి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జడ్పీటీసీ మారుపాక అరుణాసురేశ్, వైస్ఎంపీపీ సుభాశ్, సర్పంచ్ మునికుంట్ల విద్యావతీ వెంకట్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

### నేడు మండల సర్వసభ్య సమావేశం

నకిరేకల్, డిసెంబర్ 28 : మండల సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రమేశ్ దీన్‌దయాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |


# ప్రతి పేదవాడికీ సంక్షేమ పథకాలు అందాలి

● ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బీఎల్ఆర్

నకిరేకల్/నార్కట్‌పల్లి/చిట్యాల, డిసెంబర్ 28 : అర్హులైన పేదవారికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారులకు సూచించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం నకిరేకల్ పట్టణంలోని 7,8,9,10 వార్డుల్లో నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలో, చిట్యాలలోని 1వ వార్డు, తాళ్లవెల్లంల, వేంబావి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ స్కీంలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, ప్రత్యేకాధికారులు విద్యాసాగర్, గౌతమ్, కౌన్సిలర్లు కొండ శ్రీను, గాజుల సుకన్య, చౌగోని అఖిల లక్ష్మణ్, చౌగోని శ్రీనూరజిత, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని తాటికల్, మంగళపల్లి, గోరెంకలపల్లి, మాదినిగూడెం గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించి ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవీ గంగాధర్‌రావు, తాసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ రమేశ్ దీన్‌దయాళ్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, సీఐ మహేశ్, ఎస్ఐలు రవి, నవీన్, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, ఆయా గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. నార్కట్‌పల్లి మండలంలోని బాజకుంట, చెర్వుగట్టు, కొండపాకగూడెం, గోపలాయపల్లి గ్రామాల్లో ఎంపీడీఓ యాదగిరి, తాసీల్దార్ పద్మ ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు.

మిర్యాలగూడ : ప్రజాపాలన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్



నకిరేకల్ పట్టణంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

### ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి : ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : ప్రజలందరూ సంయమనం పాటిస్తూ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 1,2,3,4,5,6,8 వార్డుల్లో గ్రామ సభలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న అభయహస్తం పథకాలకు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ దరఖాస్తు ఫారాలను ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందన్నారు. రేషన్‌కార్డు లేకపోయినా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అందరి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, వివిధ శాఖల అధికారులు, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, చల్లా నాగమ్మ పాల్గొన్నారు.

### ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేసేందుకే : అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ, డిసెంబర్ 28: ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేసేందుకు ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తెలిపారు. గురువారం నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని డైట్ కళాశాలలో 5, 21వ వార్డులతో పాటు తిప్పర్తి మండలం రాయినిగూడెం గ్రామాలకు చెందిన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అభయ హస్తం ఐదు గ్యారంటీలకు దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ రవి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ

నల్లగొండ సిటీ : కనగల్ మండలంలోని బుడమర్లపల్లిలో తాసీల్దార్ జ్యోతి, మార్తోనిగూడెంలో ఎంపీఓ ముజీ బుద్దీన్, ఇరుగంటిపల్లిలో ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి, ఏమిరెడ్డిగూడెంలో సూపరింటెండెంట్ అల్తాఫ్‌హమీద్ ఆధ్వర్యంలో ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచులు ఏమిరెడ్డి పద్మ, బండమీది రాము, కుడాలి రాజేశ్వరి, పార్వతమ్మ పాల్గొన్నారు.

### నల్లగొండ మండలంలో 523 దరఖాస్తులు

నల్లగొండ రూరల్ : నల్లగొండ మండలంలోని ఆరు గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కాకుల కొండారం, చెన్నుగూడెం, రాములబండ, దీపకుంట, రసూల్‌పురం, అన్నారెడ్డిగూడెం గ్రామాల్లో మొత్తం 1164 రేషన్ కార్డుదారులు ఉండగా 523 మంది వివిధ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారు. గ్రామాల్లో రెషన్ కార్డుల వారీగా దరఖాస్తు ఫారలను అందజేసినప్పటికీ.. ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించకుండా హడావిడిగా కార్యక్రమం నిర్వహించడంతో దరఖాస్తు చేసుకోవడానికి సగం మంది ముందుకు రాలేదు. ఎంపీడీఓ వై.శ్రీనివాస్‌రెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ జూలకంటి మాధవరెడ్డి దరఖాస్తులు స్వీకరించారు. డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ నవీన్ కూమార్ పర్యవేక్షించారు.

● తిప్పర్తి : మండలంలోని రాయినిగూడెం, కాశీవారిగూడెం, గంగన్నపాలెం, అంతయ్యగూడెం గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాయినీగూడెంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ప్రారంభించారు. గురువారం మొత్తం 399 దరఖాస్తులు అందినట్లు ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ రవి, ప్రత్యేకాధికారి భూమన్న, సర్పంచ్ మైనం నాగయ్య, డీఈ నాగయ్య పాల్గొన్నారు.

● కట్టంగూర్ : మండలంలోని భాస్కర్లబాయి, నల్లకుంట బోళ్లు, మల్లారం గ్రామాల్లో ఎంపీపీ ముత్తి లింగయ్య, ఎంపీడీఓ సునీత, తాసీల్దార్ స్వప్న ప్రజాపాలన గ్రామ సభలను ప్రారంభించారు. మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, సర్పంచులు చినపాక పరశురాములు, పొన్నబోయిన లింగమ్మ, ఎంపీటీసీలు పాలడుగు హరికృష్ణ, దుప్పెల్లి జ్యోతి, వల్లపు నాగలక్ష్మి పాల్గొన్నారు.

● శాలిగౌరారం : మండలంలోని రామగిరి, జాలోనిగూడెం, బండమీదిగూడెం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. జాలోనిగూడెంలో జడ్పీటీసీ రణీలాయాదగిరి, మండల ప్రత్యేకాధికారి శ్రీధర్‌రెడ్డి పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. తాసీల్దార్ పాలోసింగ్, ఎంపీడీఓ లక్ష్మయ్య, సర్పంచులు పాల్గొన్నారు.

● కేతేపల్లి : మండలంలోని కొత్తపేట, ఉప్పలపహాడ్ గ్రామాల్లో ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, మండల ప్రత్యేకాధికారి శ్రవణ్‌కుమార్, ఎంపీడీఓ హరికృష్ణ, తాసీల్దార్ మధుసూదన్‌రెడ్డి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సర్పంచులు బచ్చు జానకిరాములు, గుర్రం శశికళ, అధికారులు పాల్గొన్నారు.

● మర్రిగూడ : మండలంలోని మర్రిగూడ, వట్టిపల్లి, దామెరభీమనపల్లి, కొట్టాల గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ వెంకటేశ్వర్ రావు, డీటీ తారకారామన్, సర్పంచులు పాల్గొన్నారు.

● మునుగోడు : మండలంలోని కల్వకుంట్ల, చల్మెడ, పలివెల, కల్వపల్లి గ్రామాలల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. జడ్పీసీ సీఈఓ ప్రేమకరణ్‌రెడ్డి, ఆర్డీఓ కె. దామోదర్‌రావు, ఎంపీపీ కర్నాటిస్వామియాదవ్, జడ్పీటీసీ నారబోయిన స్వరూపారాణి, ఎంపీడీఓ ఆర్. భాస్కర్‌గౌడ్, తాసీల్దార్ నరేందర్, సర్పంచులు పాల్గొన్నారు.

● గట్టుప్పల్ : మండలంలోని కమ్మగూడెం గ్రామంలో తాసీల్దార్ లావణ్య ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

● దేవరకొండ : పట్టణంలోని 20 వార్డుల్లో మొదటి రోజు 1342 దరఖాస్తులు స్వీకరించినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు వార్డులతో పాటు మున్సిపల్ కార్యాలయంలో మరో నాలుగు కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ చెప్పారు. ఆయన వెంట ఏఈ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

● కొండమల్లేపల్లి : మండలంలోని చింతచెట్టుతండా గ్రామంలో 191మంది, దంజిలాల్‌తండాలో 48, గుర్రపుతండాలో 61, పెండ్లిపాకల గ్రామంలో 227 మంది అభయహస్తం పథకాలకు దరఖాస్తు చేసుకున్నట్లు ఎంపీడీఓ బాలరాజురెడ్డి, తాసీల్దార్ జి. దివ్వారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు రమావత్ లలితా భీంసింగ్‌నాయక్, మేకల పార్వతమ్మా శ్రీనివాస్ నాయక్, ఎంపీటీసీ రమావత్ జగన్‌నాయక్ పాల్గొన్నారు.

● చందంపేట : మండలంలోని చందంపేట, బిల్డింగ్ తండా, బుడ్డోనితండా గ్రామాల్లో గురువారం 500 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీఓ రాములునాయక్, తాసీల్దార్ రాములు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నూన్సావత్ పార్వతీచందునాయక్, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

● నేరేడుగొమ్ము : మండలంలోని బుగ్గతండా, బచ్చాపురం, కాచరాజుపల్లి గ్రామాల్లో సుమారు 400 దరఖాస్తులు వచ్చినట్లు తాసీల్దార్ అరుణమ్మ, ఎంపీడీఓ ఝాన్సీ లక్ష్మిబాయి తెలిపారు. ఎంపీపీ పద్మ, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

● పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని పీఏపల్లి, బాలాజీనగర్, చిలకమర్రి, పీఏపల్లి గ్రామాల్లో ఎంపీడీఓ దేవిక దరఖాస్తులు స్వీకరించారు. సీఐ రాఘవేందర్‌రెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.

● మిర్యాలగూడ రూరల్ : మిర్యాలగూడ మండలంలోని తక్కెళ్లపహాడ్ తండాలో 92, కొత్తపేటలో 90, రుద్రారంలో 66, కుంటకింది తండా 80, జాలుబాయితండాలో 56 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, ఎంపీటీసీ ఆవుల రజితాదేవేందర్‌రెడ్డి, సీఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

● అడవిదేవులపల్లి : మండలంలోని గోన్యాతండాలో ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. మండల ప్రత్యేకాధికారి శ్రీకాంత్, ఎంపీపీ బాలాజీనాయక్, తాసీల్దార్ సురేశ్, ఎంపీడీఓ మసూద్‌షరీఫ్, సర్పంచ్ పాతులోతు సైదమ్మ పాల్గొన్నారు.

● మాడ్గులపల్లి : మండలంలోని అభంగాపురం గ్రామంలో ప్రభుత్వ పథకాలకు అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బొల్లారం భిక్షపతి, తాసీల్దార్ జమీరొద్దీన్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

● వేములపల్లి : మండలంలోని అన్నపరెడ్డిగూడెం గ్రామంలో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీపీ పుట్టల సునీత, డీఎస్పీ వెంకటగిరి, ఎంపీడీఓ జానయ్య, తాసీల్దార్ శ్రీనివాస్‌శర్మ పాల్గొన్నారు.

● నిడమనూరు : మండలంలోని బొక్కమంతల పహాడ్, బంకాపురం, ఇండ్లకోటయ్య గూడెం, బంటువారి గూడెం గ్రామాల్లో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండలంలో తొలిరోజు 936 దరఖాస్తులు వచ్చినట్లు తాసీల్దార్ జంగాల కృష్ణయ్య, ఎంపీడీఓ కె. ప్రమోద్‌కుమార్ తెలిపారు. నోడల్ అధికారులు రషీద్, రమేశ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

● హాలియా : మున్సిపాలిటీలోని 1,2 వార్డులు, మండలంలోని కొత్తపల్లి, హజారిగూడెం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, తాసీల్దార్ జయశ్రీ, ఎంపీడీఓ లక్ష్మి, వార్డు కౌన్సిలర్లు, అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

● పెద్దవూర : మండలంలో తుంగతుర్తి, పిన్నవూర. నాయనావానికుంటతండా గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీఓ కె. విజయకుమరి, డీటీ శ్రీదేవి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

● గుర్రంపోడ్ : మండలంలో మొదటిరోజు 764 దరఖాస్తులు వచ్చినట్లు మండల ప్రత్యేకాధికారి రామచంద్రారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ శ్రీపాద సుధాకర్, తాసీల్దార్ మహ్మద్ తౌఫిక్ అహ్మద్, మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్,అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

● తిరుమలగిరి(సాగర్) : మండలంలోని సుంకిశాల, కొంపెల్లి, బోయగూడెం, సీతల్‌తండా, రంగుండ్ల గ్రామాల్లో 1367 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ ఖాజా అజ్జర్‌అలీ తెలిపారు.

● త్రిపురారం : మండలంలోని అల్వాలపాడు, చెన్నాయిపాలెం, రూప్లాతండా, లచ్యాతండా గ్రామాల్లో ప్రజాపాలన సభలు నిర్వహించారు. ఎంపీపీ అనుముల పాండమ్మాశ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ భారతీభాస్కర్‌నాయక్, తాసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, అధికారులు పాల్గొన్నారు.

నందికొండ : మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో 107, 2వ వార్డులో 123 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

### దరఖాస్తుల కొరతతో ఇబ్బందులు

దామరచర్ల : రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ఆరుగ్యారెంటీలకోసం గురువారం మండలంలోని కొండ్రపోల్, రాళ్లవాగుతండా, పర్తూనాయక్‌తండా, జేత్రాంతండా, మంగళదుబ్బతండాల్లో గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తులు ఎలా నింపాలో అర్థం కాక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. తప్పులు దొర్లడంతో దరఖాస్తులు వృథా అయ్యాయి. ఐదు పథకాలకు ఒకే దరఖాస్తు ఇవ్వడంతో తమకు ఒకే పథకం వస్తుందేమోనని వృద్ధులు, మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో మొత్తం 13,620 కుటుంబాలకు సరిపోయేలా దరఖాస్తులు పంపిణీ చేశారు. అయితే ఒక్కో కుటుంబంలో పలు పథకాలకు వేర్వేగా దరఖాస్తు తీసుకోవడంతో కొరత ఏర్పడింది. దాంతో అధికారులు దరఖాస్తులను జిరాక్స్ తీయించి అందించారు. ఆర్డీఓ చెన్నయ్య, ఎంపీపీ రమావత్ నందిని పరిశీలించారు. తాసీల్దార్ శంకర్‌నాయక్, ఎంపీడీఓ కృష్ణమూర్తి అధికారులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

మాడ్గులపల్లి : అభంగాపురంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

మర్రిగూడ : దరఖాస్తులు తీసుకుంటున్న జడ్పీటీసీ పాశం సురేందర్

నల్లగొండ : డైట్‌లో దరఖాస్తులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

హాలియా : ప్రజలకు దరఖాస్తులు అందిస్తున్న ప్రత్యేకాధికారి రాజ్‌కుమార్

# మీసేవ కేంద్రాలకు పోటెత్తిన జనం

నార్కట్‌పల్లి, డిసెంబర్ 28 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాలకు ఆధార్‌కార్డు, రెషన్‌కార్డు తప్పనిసరి చేయడంతో వాటి కోసం ప్రజలు మీసేవ కేంద్రాలకు పోటెత్తారు. ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణ, వాటికి జత చేయాల్సిన ధ్రువపత్రాలపై అధికారులు అవగాహన కల్పించక పోవడం, ప్రజా పాలన ఎప్పుడెప్పుడు నిర్వహిస్తారనేది స్పష్టంగా తెలుపక పోవడంతో ప్రజలు ఇప్పుడే దరఖాస్తు చేసుకోవాలనే ఉచ్చుకతతో ధ్రువపత్రాల కోసం హైరానా పడ్డారు. ఆధార్‌కార్డు అప్‌డేట్ చేయించుకునేందుకు పోటీ పడ్డారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు మీసేవా కేంద్రాల వద్ద పడిగాపులు కాశారు.



దారమరచర్ల : ఆధార్ అప్‌డేట్ కోసం ఆధార్ కేంద్రం వద్ద బారులు దీరిన ప్రజలు

### ఆధార్ అప్‌డేట్‌కోసం నిరీక్షణ

దామరచర్ల : అభయహస్తం పథకాలకోసం అందజేసే దరఖాస్తులకు ఆధార్, రేషన్‌కార్డుల ప్రతులను జతపర్చాలని నిబంధన పెట్టడంతో గ్రామాల్లో ఆధార్‌కార్డులు లేని వారు, కార్డులు అప్‌డేట్ చేసుకోని వారు దామరచర్ల మండల కేంద్రంలోని ఆధార్‌నమోదు కేంద్రానికి క్యూకట్టారు. రేషన్ కార్డులకు సరైన కౌంటర్ ఏర్పాటు చేయక మీ సేవ కేంద్రాల్లోనే దరఖాస్తు చేసుకోవాలని సూచించడంతో మీసేవ కేంద్రాల వద్ద ప్రజలు బారులు దీరారు. రేషన్‌కార్డుకు ఆధార్ తప్పని సరి కావడంతో ఆధార్ కేంద్రం వద్ద ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు చిన్నిపిల్లలతో నిరీక్షణ చేయాల్సి వచ్చింది. ఆధార్ కేంద్రం వద్ద సర్వర్ డౌన్ కావడంతో ప్రజలు ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిగాపులు కాశారు.

నల్